



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 24 ఆగష్టు 2025 పేజీలు : 04


# రేపు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన

**- దాదాపు 20 టీములు ఏర్పాటు - హాజరుకానున్న 807 అభ్యర్థులు - ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ**



శిక్షణను ఇస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త**

మెగాడీఎస్సీలో ఎంపికైనఅభ్యర్థుల సర్టిఫికెట్లపరిశీలన ప్రక్రియను నగరశివారు శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. జూన్ 6 నుండి జూలై 2వ తేదీ వరకు మెగా డీఎస్సీ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ కీ ఆగస్టు 2న, 11న స్కోర్ కార్డు, 22న మెరిట్ లిస్టు విడుదలఅయింది. ఉమ్మడిఅనంతపురం జిలా ్లకు సంబంధించి ఖాళీగాఉన్న 807 పోస్టులకు 807 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు వారి వ్యక్తిగతంగా కాల్ లెటర్లు పంపించడం జరిగిందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సోమవారము సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

**20 ప్రత్యేక టీం ఏర్పాటు :** మెగా డీఎస్సీలో ఎంపికైన 807 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు దాదాపు 20 ప్రత్యేక లను ఎంపిక చేశారు. అందులో ఒక ఎంఈఓ, ఒక హెచ్‌ఎం, ఒక ఆపరేటర్, ఒక డిప్యూటీ తహసిల్దార్, ఒక విద్యాశాఖ ఉద్యోగి, ఒక పీఈటీ మొత్తం ఆరు మంది సభ్యులతో కూడిన దాదాపు 20 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని, ఈ టీంలు ఉదయం 9 గంటల నుండి మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలన చేస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. అందులో భాగంగా టీం సభ్యులకు శనివారము రెండో విడత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

# అన్ని చోట్లా పరిశుభ్రత పాటించాలి






**-సరిపడా యూరియా ప్రభుత్వం తరుపున అందచేస్తాం**

**-రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదు**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , క్లాప్ మిత్రలను సన్మానిస్తున్న కలెక్టర్

**పుట్లూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త**

వర్షాకాలం నేపథ్యంలో అన్నిచోట్ల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పుట్లూరు మండలం కడవకల్లులో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్కిల్‌లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గ్రామంలో లబ్ధిదారులు లక్ష్మీదేవి, భూలక్ష్మి ఇంటి వద్ద 6 వేల రూపాయలతో ఉపాధి హామీ కింద నిర్మిస్తున్న వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కింద మంజూరైన సిసి రోడ్లను మొదలు పెట్టాలని, గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో సేఫ్టీ గ్లౌజ్, జాకెట్లు ఇస్తున్నారా అంటూ షెడ్ మిత్రను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంపద కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా



భూమిపూజ చేస్తున్న కలెక్టర్

విద్యార్థులు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో డెమో చేసి చూపించారు. పాఠశాల ప్లేగ్రౌండ్ కోసం అవసరమైన స్థలం గ్రామంలో గుర్తించాలని తహశీల్దార్‌కు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు వున్నా డ్రైన్ లేదని, నిధులు చూసి డ్రైన్స్ మంజూరు చేస్తామని, గ్రామంలో మారెమ్మ ఆలయం నుండి లోపల వున్న కాలనీకి నీరు నిల్వ ఉండకుండా వెళ్లేలా మ్యాజిక్ డ్రైన్స్‌ను మంజూరు చేస్తున్నామన్నారు. వర్షాలు రావడంతో యూరియా కోసం రైతులు షాపు వద్దకు వెళుతున్నారని, దీని గురించి జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 50 శాతం యూరియా ప్రభుత్వం వద్ద ఉందని, 50 శాతం ప్రైవేటు వారికి ఇవ్వడం జరిగిందని, ప్రైవేట్ వారు యూరియా కావాలని అడిగితే యూరియాతో పాటు కాంప్లెక్స్ తీసుకోవాలని, దాని నుండి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయని, వారందరిపై కఠినమైన చర్యలు వుంటాయన్నారు.

రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం తరుపున అందచేయడం జరుగుతుందని, రైతులకు ఎంత అవసరం అవుతుందో అంత యూరియాను మాత్రమే తీసుకోవాలన్నారు. యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. అనంతరం షెడ్ మిత్రలు, క్లాప్ మిత్రలకు యూనిఫామ్ పంపిణీ చేసి, శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జెడ్‌పి సిఇఒ రామసుబ్బయ్య, డ్వామా పిడి సలీంబాష, డ్వామా తాడిపత్రి ఏపిడి పుల్లారెడ్డి, ఏపిఓ తులసిప్రసాద్, తహాశీల్దార్ శేషారెడ్డి, ఇఓఆర్‌డి శివప్రసాద్, సర్పంచు రామాంజనేయులు, హౌసింగ్ ఏఇ సంధ్య, పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరమ్మ, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# అక్టోబరు 2లోపు ప్లాస్టిక్ వినియోగం సమాప్తం కావాలి

**- బయోడిగ్రేడబుల్ కవర్లు విక్రయించుకోండి - జీవనోపాధి దెబ్బతీయాలన్నది ప్రభుత్వ అభిప్రాయం కాదు**

**- షాపుల యజమానుల సహకారంతోనే సంపూర్ణ నిషేధం సాధ్యం**

**- ప్లాస్టిక్ విక్రయ షాపుల నిర్వాహకుల అవగహన సదస్సులో కమిషనర్ బాలస్వామి**




ప్లాస్టిక్ విక్రయ షాపుల యజమానుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి, ఎస్ఈ, డిఈ తదితరులు, హాజరైన షాపుల యజమానులు


**అనంతపురం ఆగస్టు 23 ప్రభావార్త**

వచ్చే అక్టోబరు 2వ తేదీలోపు ప్లాస్టిక్ వినియోగానికి పూర్తిగా స్వస్తి చెప్పాలని, బయోడిగ్రేడుబుల్ కవర్లు మాత్రమే విక్రయించాలని, ఎవరి జీవనోపాధి అవకాశాలు దెబ్బతీయాలన్నది ప్రభుత్వం ధ్యేయంకాదని, నిర్మూలనకు షాపుల యజమానుల సహకారం ఎంతో ముఖ్యమని నగర కమిషనర్ బి.బాలస్వామి పేర్కొన్నాడు. శనివారం స్థానిక నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశపు హాలులో నగరంలోని హోల్‌సేల్, రిటైల్ ప్లాస్టిక్ విక్రయ షాపుల యజమానులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఏ ఏ వాటిని వ్యాపారులు విక్రయించాలి, వ్యాపారుల్లో వున్న అనుమానాలు, అపోహాలను ఆయన నివృత్తి చేశాడు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, పురపాలక శాఖామంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నగరంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా రూపుమాపడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామే తప్పా తమ వ్యక్తిగతంగా కానీ, కక్షసాధింపులో వుండవని నిబంధనలు పాటిస్తే పూర్తి సహకారంలో అందిస్తామన్నాడు. ప్లాస్టింక్ కంటే తక్కువ ఖర్చుతో తయారు అయ్యే వాటిని వినియోగించుకుని విక్రయాలు చేయాలని, వాటని ఆయన ఉదహరించాడు. ఇందులో భాగంగానే ఈనెల 19న అనంతపురం నగరానికి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (సిడిఎంఏ) సంపత్ కుమార్ (ఐఏఎస్) విచ్చేసి ప్లాస్టిక్‌ను రూపుమాపడానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీయడంతో పాటు నిర్ధిష్టమైన ఆదేశాలను అధికారుల సమీక్ష సమావేశంలో జారీ చేశాడన్నాడు. ఈ ఏడాది మే29న దాదాపు 9 టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేశామని, నిర్మూలించడానికి నగరంలో 11 బృందాలు నిరంతరం నిఘా వేయడంతో పాటు అపరాధ రుసుం విధించడంతో పాటు మళ్లీ మళ్లీ పునరావృతమైతే సీజ్ చేసి కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించాడు. ఇప్పటివరకు నగరంలో రూ.17లక్షలు అపరాధ రుసుం విధిచామని, అయితే ప్రస్తుత ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల ఇప్పటినుంచి మరింత కఠినంగా వ్యవహరించక తప్పదన్నాడు. బయోడిగ్రేడుబుల్ (ప్లాస్టిక్ రహితంగా భూమిలో కిరిగిపోయే) కవర్లు వినియోగించాలని, వాటికి అడ్రస్సు,క్యూఆర్‌కోడ్, పిసిపి అనుమతులు ముద్రించడి వుంటాయన్నాడు. నకిలీ విక్రయాలు చేస్తే సంబంధిత టెస్టింగ్ పరికరాలతో పరిశీలించినపుడు వాస్తవాలు బహిర్గతమౌతాయని, అపుడు చాలా కఠినంగా చర్యలు వుంటాయని హెచ్చరించాడు. ఈ సందర్భంగా విక్రయ షాపులు యజమానులు తమ వెంట తెచ్చుకున్న కవర్లు, ఇతరత్రాలు అధికారులకు చూపించి అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఎని వ్రాన్‌మెంటల్ డిఈ బి.ఎల్.నరసింహా, శానిటేషన్ సూపరవైజర్ ఆంజనేయులుతో పాటు దాదాపు 35 మంది హోల్‌సేల్, రిటైల్ షాపుల యజమానులు హాజరైయ్యారు.

# బడ్జెట్ వచ్చినా.... అందని కాస్మోటిక్స్ చార్జెస్...!

**- గత ఏడాది డిసెంబర్ నుండి పెండింగ్ - ఇవి ఎస్సీ హాస్టల్స్ లోని విద్యార్థుల పరిస్థితి - సోషల్ వెల్ఫేర్ జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం**

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త**



ప్రతినెల హాస్టల్స్‌లో వసతి పొందుతున్న విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జెస్ చెల్లించాల్సిన ఉన్నతాధికారులు గత ఏడాది డిసెంబర్ నుండి చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అంతేకాకుండా బడ్జెట్ వచ్చినప్పటికీ కూడా చెల్లించకపోవడంతో విద్యార్థులు వారి సొంత డబ్బులతోనే కాస్మోటిక్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఈ విషయం ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లాలో 51 ఎస్సీ హాస్టల్స్ ఉన్నాయి. అందులో మూడవ తరగతి నుండి పీజీ వరకు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. 3 నుండి ఆరో తరగతి వరకు బాలురకు రూ.125లు, బాలికలకు రూ.130లు, ఏడో తరగతి నుండి పదో తరగతి వరకు బాలురకు రూ.150లు, బాలికలకు రూ.200లు, ఇంటర్ నుండి పీజీ వరకు బాలురకు రూ.200లు, బాలికలకు రూ.250లను కాస్మోటిక్స్ కోసం ప్రభుత్వం ప్రతినెల చెల్లించాలని నిబంధన ఉంది. ఈ అమౌంట్‌తో విద్యార్థులు వారి వారికి కావలసిన కాస్మోటిక్స్‌ను కొనుగోలు చేయడం జరుగుతుంది. అయితే గత ఏడాది డిసెంబర్ నుండి ఆగస్టు వరకు దాదాపు 8 నెలలుగా కాస్మోటిక్స్ చార్జెస్‌ను ఉన్నతాధికారులు చెల్లించడం లేదు. దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు చూడడానికి వచ్చినప్పుడు వారిని అడిగి వారికి కావాల్సిన కాస్మోటిక్స్‌ను కొనుగోలు చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ బడ్జెట్ రాలేదనే కారణం చెబుతూ దాటవేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన బడ్జెట్ తాజాగా జిల్లాకు విడుదల అయింది. ఎస్టీ, బీసీ హాస్టల్స్ లోని విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జెస్ ఎప్పటికప్పుడు ప్రతినెల చెల్లిస్తున్నారు. కానీ ఎస్సీ హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులకు మాత్రమే దాదాపు నెలలుగా చెల్లించకపోవడం, బడ్జెట్ విడుదల అయినప్పటికీ కూడా చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జెస్‌ను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధికారులు స్పందిస్తారా..? లేదా..? అన్నది వేచి చూడాల్సిందే.

**బడ్జెట్ వచ్చింది : సోషల్ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి**

అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్‌లో వసతి పొందుతున్న విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జెస్ గత ఏడాది డిసెంబర్ నుండి ఇప్పటివరకు పెండింగ్ ఉన్న విషయం నాకు తెలియదు. దీనికి సంబంధించి ప్రస్తుతం బడ్జెట్ వచ్చింది. అది ఏ నెల వరకు వస్తుందో చూసుకొని ఆ నెల వరకు చెల్లిస్తాం. ఇకనుంచి ప్రతినెల సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకుంటాము.

# జిల్లాలో టిడిపి నేతల అండతోనే ఎరువుల మాఫియా

**- రైతాంగ సమస్యలపై సమీక్ష కూడా చేయకపోవడం సిగ్గు చేటు - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం సిటీ, ఆగస్టు 23 ప్రభాతవార్త**

జిల్లాలో కూటమి పాలనలో ల్యాండ్ మాఫియా, శ్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియాలకు తోడుగా ఎరువుల మాఫియా తయారైందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో ఏ ఏడాది ఏ పంటకు ఆ ఏడాదిలోనే పంట నష్ట పరిహారం అందేదని, రైతులకు చెల్లించాల్సిన ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించేదన్నారు. కూటమి ప్రభుత్వంలో సాయం అందకపోగా ప్రీమియం కూడా చెల్లించకపోగా రైతులకు భారంగా మారిందన్నారు. అదే విధంగా ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంగారైతులు పంటసాగు చేయలేకపోయారి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతోనైనా ప ంటలు సాగు చేద్దామంటే యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాకు సరఫరా అవుతున్న యూరియా పక్కదారి పడుతోందని పత్రికల్లో పతాక వీర్షికల్లో ప్రచురితం అవుతున్నా, ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. డిస్ట్రిబ్యూటర్లే బినామి ఎరువుల దుకాణాలను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా బ్లాక్‌మార్కెట్‌కు యూరియాను తరలిస్తున్నారని వీటితోపాటు సేవా కేంద్రాలు దోపిడీ కేంద్రాలుగా మారాయని విమర్శించారు. ఖరీఫ్ ప్రారంభంలోనే పంట సాగుకు అవసరమైన ఎరువులను అంచనావేస్తుంటారని, అయతే 30 శాతం కూడా పంటలు సాగు చేయకున్నా వచ్చిన యూరియా అందుబాటులోకి లేకపోవడం వెనుక కూటమి ప్రజా ప్రతినిధుల అండతోనే మాఫియా తయారైందని ఆయన ఆరోపించారు. యూరియా అక్రమ బ్లాక్ మార్కెట్ వ్యవహారంపై చంద్రబాబుసర్కార్ ప్రేక్షక పాత్ర వహిస్తోందని విమర్శించారు. డిపిఆర్‌సి సమావేశంలోనైనా రైతు సమస్యలపై చర్చించాలని ఆయన సూచించారు. అదే విధంగా ఐఏబి సమావేశం ఏర్పాటు చేసి నీటి కేటాయింపులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఒక సంస్థ నివేదిక సైతం ఇచ్చినట్లు ఇటీవల కథనం ప్రచురితమైందన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడాలి







జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ , స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్..

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా శ్రమదానం చేసి పరిశుభ్ర శ్రీ సత్యసాయి జిల్లా తో పాటు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ సూచించారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్యమ్మ గుడి సమీపంలో ఉన్న హనుమాన్ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి, హనుమాన్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం మీదుగా చిత్రావతి రోడ్డు సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాను స్వచ్ఛ శ్రీ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని అన్నారు. వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై మన చుట్టుపక్కల ఉన్న వారికి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో తాగునీటి నిల్వలు శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాలు, పట్టణాలలోని కాలువలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, పాఠశాలలు, ఆఫీసులు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గుర్తు చేశారు. అందరి భాగస్వామ్యంతోనే "స్వచ్ఛ శ్రీసత్యసాయి - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాకారం అవుతుందని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. శుభ దాస్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రెడ్డి బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, తాసిల్దారు కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 23-08-2025 PM 10:47 Page 1



## భక్తుల నోట ఆంజనేయ నామస్మరణం

డి.హిరెహాళ్ ఆగస్టు 23 ప్రభాతవార్త



నమో ఆంజనేయ అంజనీపుత్ర వీరాంజనే య కాపాడు స్వామి అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగిం ది. శనివారం చివరి శ్రావణమాసం, అమావాస్య సందర్భంగా డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంకు భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. చివరి శ్రావణ శనివారం రోజున ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్



స్వామివారి ఆలయ ఆవరణలో దర్శనంకు బారులు తీరిన భక్తులు

ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, బంగారు కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు. దర్శనార్థమై వచ్చిన భక్తులకు ఆలయ ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి సభ్యులు సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఆగస్టు 23 ప్రభాతవార్త

పొగాకు ఉత్పత్తుల వాడకం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ కల్పించారు. శనివారం బెలుగుప్ప పాఠశాల విద్యార్థులు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి సూచనల మేరకు బెలుగుప్ప మండలంలో పొగాకు ఉత్పత్తులను వాడకం వలన జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. పొగాకు ఉత్పత్తులను వాడడం వలన తలనొప్పి, ఊపిరితిత్తులు పాడవడంతో పాటు అతి ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రజలచే సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో జిల్లా వైద్యశాఖ తరఫున పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ప్రోత్సాహంతో విద్యార్థిని బి.నిఖిత చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖఅధికారి మల్లారెడ్డి ప్రత్యేకం గా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వినాయక ఉత్సవాలకు విరాళం వితరణ

డి.హిరెహాళ్ ఆగస్టు 23 ప్రభాతవార్త



విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం నియోజక వర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వాల్మీకి సంఘం ఆధ్వర్యం లో వినాయక ఉత్సవాలకు విరాళం వితరణ చేశారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృ హంలో ఆ సేవా సమితి సభ్యుడు అజయ్ టైలర్ రఘుతో కలిసి ఆయన విరాళం అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన గజానన భక్తమండలి సభ్యులు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవాసమితి తరపున గజానన భక్తిమండలిసభ్యులకు రూ. 5100 లు విరాళామందించి ప్రశాంతంగా వినాయకస్వామి ఉత్సవాలను జరుపుకో వాలని సూచించారు. విరాళం అందుకున్న స్వామివారి భక్తమండలి సభ్యులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత రాజకీయాల కతీతంగా తనవంతు సహాయంగా విరాళంఅందించి మానవతాదృక్పథంను చాటుకున్నా రని వారుకొనియాడారు.విరాళం అందిస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు, గజానన భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## యస్ కొండాపురం లో స్వచ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్య క్రమం

బ్రహ్మ సముద్రం ఆగస్టు 23 ప్రభాతవార్త



స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలో ని యస్ కొండా పురం గ్రామము నందు స్వచ్ ఆంధ్ర ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించబడింది ఇందులో భాగంగా ఈరోజు సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు మూడు గ్రామాల లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగినది వర్షాకాలంలోఅంటూ రోగాలుప్రభల కుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని వీధివీధినా తిరిగి ప్రజలకు పరిసరాలను శుభ్రంగాఉంచుకొ వాలనీ డ్రై డే ఫ్రైడే నిర్వహించాలనిమురికి గుంటలు ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ గాని వెస్ట్ ఆయిల్ గానివేసి.దోమలు ప్రభల కుండా చూడలేని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున పంచాయతీ కార్యదర్శి అనిత యంఎల్‌హెచ్‌పి సల్మా సచివాలయ ఉద్యోగులు మల్లేశ్వరి శ్రీదేవి హనుమంతు ప్రియాంక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్ ఆగస్టు 23 ప్రభాతవార్త



హిందూపురం పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారి రామాయణంలో సుందరకాండ ఉన్న సన్నివేశాలను భక్తులకు తెలిసే విధంగా ఆంజనేయస్వామిని అలంకరించారు. అదేవిధంగా ఆలయంలో స్వామివారికి మొదట వివిధ అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు అనంతరం కుంకుమార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ పూజలో మహిళలు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కౌశిక్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి-మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్ ఆగస్టు 23 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ తెలిపారు. హిందూపురం పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చిన్న మార్కెట్ కూడలి నుండి మెయిన్ బజార్ మీదుగా గాంధీ కోడలు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి,ఇరమేష్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకా లంలో పరిసరాలలో ఎక్కడైనా మీరు నిల్వ ఉండడం వలన దోమల ఉత్పత్తి మరింతగా పెరుగుతుందని పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవా లని అదేవిధంగా ప్లాస్టిక్‌వాడకాన్ని పూర్తిగానిషేధించి ప్రభుత్వానికి సహకరిం చాలని ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించడం మనందరి బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్గా నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ ఉద్యోగులు మెప్మా సీఈవోలు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో గంబూషియా చేపలను వదిలిన అధికారులు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త



చెరువులో చేపలను వదులుతున్న దృశ్యం

డెంగ్యూ మలేరియా, చికున్ గునియా వంటి వ్యాధులు వ్యాప్తి చెంద కుండా నివారణ కోసం జిల్లా మలేరియా అధికారి ఓబులేష్ ఆదేశాలతో ఆడ అనాఫిలస్, క్యూలెక్స్, ఏడీస్ ఏజిప్టియే దోమల లార్వాలను తినివేసే గంబూషియా చేపలను మున్సిపల్ కమిషనర్ భార్గవ్ శ్రీ వంశీకృష్ణ భార్గవ్ ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య నేతృత్వంలో కళ్యాణదుర్గం పట్టణంలోని శివార్లలోని సుబేదార్ చెరువులో 4 వేలు, గ్రామ చెరువులో 4 వేలు వదలడం జరిగిందని శనివారం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ దోమల వ్యాప్తి విపరీతంగా ఉందని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఇంటి పరిసరాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ధరమ్ సింగ్, హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్, గంగరాజు, వీరశేఖర్, పురుషోత్తం, హనుమంతరాయుడు, గోవిందరాజులు, విజయ్, రెడ్డప్ప పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త




ఆర్డీవో వసంత బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణ్ దుర్గం పట్టణంలో శనివారం ఆర్డీవో కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయంలో శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన గ్రామస్థాయి ఆర్గనైజేషన్స్ వివో మీటింగ్స్ మరియు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు మరియు సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం కన్వీనర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల,కేజీబీవీలు, ప్రైవేటు ,గవర్నమెంట్ విద్యాసంస్థలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సూచనలు సలహాలు చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భవతులకు వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆరోగ్య విద్య బోధకులు కెంచె లక్ష్మీనారాయణ , ప్రభుత్వ ఆసుపత్రి స్త్రీ వ్యాధి నిపుణులు డా. ప్రసన్న భారతి డాక్టర్ శశికళ, డాక్టర్ గిరి కుమారి, ఆర్డీటీ గైనకాలజీ వైద్యురాలు ఐ సి డి ఐ సి డి ఎస్ సిడిపిఓ రాధ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మినరసింహాస్వామి గరుడసేవ

రాయదుర్గం ఆగస్టు 23ప్రభాతవార్త



గరుడ సేవ దృశం

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి శ్రావమాసం చివరి శనివారం గరుడ వాహన సేవ కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవాధ్యక్షులు రామామూర్తి స్వామి ఆధ్వర్యం లో శ్రీ స్వామి వారికి ఉదయం సుప్రభాతసేవ పంచామృభిషేకం పుష్పఅలంకరణ నైవేద్యం పూజలు నిర్వహ్నిచారు. అనంతరం స్వామీవారి ఉత్సవ విగ్రహలను పల్లకిలోఅధిష్టించి ఊరేగించారు . అనంతరం స్వామి వారికి మహమంగళ హారతి తీర్థ ప్రసాదం గావించారు ఈ సందర్భంగా భక్తులక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిరహించారు ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి,ఉపాధ్యక్షులు ధర్మన్న,కోశాధికారి సత్యనారాయణ, నరసింహులు, కార్యదర్శి గురు, అకౌంట్టే వెంకటేశులు సభ్యులు కమలాక్షుడు,గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి ఆనందరెడ్డి చౌదప్ప, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ సబ్సిడీతో రైతులకు స్ప్రింక్లర్స్

### జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి

హిందూపురం ఆగస్టు 23 ప్రభాతవార్త

దేశంలో ఎడారి ఛాయలతో వర్షాభావం వల్ల వ్యవసాయ రంగం దెబ్బ తినకుండా ఆదుకున్నందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్ప్రింక్లర్ల ను భారీ సబ్సిడీ కింద రైతులకు అందించడం జరుగుతుందని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి సుదర్శన్ వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏ.పీ.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ ప్రారంభమైందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ గుంటూరు వారి ఆదేశాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్స్, కావలసిన రైతులు, నేటి నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొన వచ్చును అన్నారు. డ్రిప్పు, స్ప్రింక్లర్స్ కావలసినవారు 1బి, ఎఫ్.ఎం.బి. స్కెచ్, పొలం చెక్కుబంది సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, కరెంట్ బిల్లు, యస్.సి,యస్.టి, రైతులు కులం సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలి అని కోరారు. ఈ సంవత్సరం ఎస్సీ ఎస్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకము నందు 5 ఎకరముల వరకు 100 సబ్సిడీ, పట్టాదారు పాస్ పుస్తకం లో 10 ఎకరాల వరకు ఉన్న ఇతర రైతులకు 90 సబ్సిడీతో 10 ఎకరముల పైన ఉన్న రైతులకు 50 సబ్సిడీ సబ్సిడీ, ప్రకారంగానూ, స్ప్రింక్లర్స్ కావలసిన రైతులు అన్ని కులాల వారికి 50 సబ్సిడీతో, పంపిణీ చేయబడునని తెలిపారు. మరింత సమాచారానికి ఆయా డివిజినల్ ఎం.ఐ.ఏ.ఓ.లను సంప్రదించాలని, మరియు ఫీల్డ్ సర్వే అయిన వెంటనే బీ.ఓ.క్యూ.(ఎస్టిమేషన్) అయిన రైతులు ఆన్లైన్ పేమెంట్స్ చేయవచ్చును అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని పి.డి. స్పష్టం చేశారు.

## ఐసీడీఎస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పీడీ

కంబదూరు ,ఆగస్టు 23, ప్రభాతవార్త



కార్యాలయ సిబ్బందితో పీడీ నాగమణి సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి గర్భిణీ, చిన్నారులు,బాలింతలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహార వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహార కిట్ల పంపిణీ విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆమె ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటి, సిబ్బందితో కలిసి బేబి ఫీడింగ్ సెంటర్ ను పరిశీలించారు. అనంతరం ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార కిట్లు సరిగా పంపిణీ కాలేదని గ్రీవెన్స్ లో ఫిర్యాదులు రావడంతో కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలతో కంబదూరు ఐసిడిఎస్ కార్యాలయాన్ని తనిఖీ చేశానన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు మెరుగైన విద్యాబోధన అదేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని రకాల కృషి చేస్తామన్నారు. పీడీ వెంట సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు .

## ఒకే కుటుంబంలో ఒకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు

కనేకల్ ఆగస్టు 23 ప్రభాతవార్త



రాజు

ఒకే కుటుంబంలోని ఒకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలోనే కాక ఆ గ్రామమంతా సంతోషం వ్యక్తపరిచా రు. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామం నందు హరిజన గంగప్ప లక్ష్మీదేవి దంపతుల కుమారుడు రాజు ఎంతో కష్టపడి అహర్నిశలు చదివి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం మరియు ఎస్‌జిటి ఉద్యోగం రెండు ఉద్యోగాలు రావడంతో ఆకుటుంబంలో పండ గ వాతావరణం నెలకొంది. ఎస్సీ వర్గానికి చెందిన రాజు ఎంతో కష్టపడి చదివి సొల్లాపురం గ్రామానికి కాక మండలానికి కూడా ఆదర్శంగా నిలిచారు రాజును ఆ గ్రామస్తులు కులాలకు అతీతంగా అభినందించారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటికి నీళ్లు ఇస్తున్నాం

### -వానవోలు ప్రజల కోసం రూ.70.37 లక్షల నిధులతో

### ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

గోరంట్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త



భూమి పూజ చేస్తున్న దృశ్యం

ఇంటింటికి కొళాయి నీళ్లు నిరంతరం అందచేయాలన్న లక్ష్యంతో గోరంట్ల మండలంలోని వానవోలు ప్రజల సౌకర్యార్థం గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, స్థానిక సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, పచ్చ అశోక్, గౌనివారిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, నిడిమామిడప్ప, ఉత్తమరెడ్డి, డైరెక్టర్ కానగ శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, మాజీ ఎంపిటిసి జిలాన్, రంగనాథం తదితరుల సమక్షంలో నాయకులు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మంత్రి సవితమ్మ ఇచ్చిన హామీ మేరకు మారుమూల గ్రామాల్లో సైతం ఇంటింటికి నిరంతరం శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంగా ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇందుకు మంత్రికి రుణపడి వుండాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగాధర్, వాల్మీకి సోమశేఖర్, నాగరాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

### -కమీషనర్ జబ్బార్‌మియా

గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

ప్రజలు తమ శరీర పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటే ఆరోగ్య ప్రదాయకమని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ గుత్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సర్కిల్ నుండి రాజీవ్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రభాకర్, మెప్మా సిఐ చంద్రశేఖర్, గుత్తి కోట భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అపాయమని తెలిసినా... అధికారుల నిర్లక్ష్యమేలా..!

### -శిథిలావస్థకు చేరిన విద్యుత్ ఫోల్

### -కన్నెత్తి చూడని ట్రాన్స్‌కో అధికారులు

గుంతకల్లు, ఆగస్టు 23 ప్రభాతవార్త



ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ , కడ్డీల సాయంతో వేలాడుతున్న విద్యుత్ ఫోల్ (అంతరచిత్రంలో)

పట్టణ శివారులోని గుత్తి రోడ్డు తుంగభద్ర దిగువ కాలువ (విడబ్ల్యడి) కార్యాలయం ముందు 11 కేవీ విద్యుత్ ఫోల్ శిథిలావస్థకు చేరింది. కేవలం రెండు ఇనుప కడ్డీల సాయంతో బరువు మోస్తోంది. ఓ మోస్తారు గాలులు వీచినా, పశువులు వచ్చి తగిలినా ఏ క్షణం కూలుతుందో తెలియని పరిస్థితి. ఫోల్ పక్కనే వాసవి పైప్స్‌కు సంబంధించిన ఇండస్ట్రియల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రధాన రోడ్డు పక్కనే ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా వుంటుంది. ప్రతిరోజు అధికారులు, రైతులు కూడా కార్యాలయానికి వస్తుంటారు. అలాగే సమీపంలో రెండు హోటళ్లు కూడా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల్లోనే నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చే కేంద్రం, ఐటిఐ కళాశాల, పాఠశాల వుండడంతో ఈ రోడ్డు గుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళుతుంటారు. అనుకోని ఘటన ఏది జరిగినా పెద్ద ప్రమాదం చోటు చేసుకునే అవకాశం వుంది. అయితే పెట్రోలింగ్‌కు వెళ్లే లైన్‌ఇన్‌స్పెక్టర్ బషీర్, సంబంధిత అధికారులకు ఈ దృశ్యం కనిపించకపోవడం విడ్డూరంగా వుంది. విషయం తెలిసినా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వున్నాయి. ఇదిలా వుండగా ఏఇ ప్రసన్నకుమార్ దృష్టికి ప్రభాతవార్త 20 రోజుల క్రితం ఈ విషయం తీసుకెళ్లగా రెండు, మూడు రోజుల్లో ఫోల్ మారుస్తామన్నారు. కానీ ఇప్పటిదాకా పట్టించుకోకపోవడం ఆ అధికారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ఫోల్‌ను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

లేపాక్షి, ఆగస్టు 23 ప్రభాతవార్త



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు

మండల కేంద్రమైన లేపాక్షిలోని రెవెన్యూ కార్యాలయంలో తహ శీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రకాశం పంతులు న్యాయవాదిగా ప్రజలకు విశేష సేవలు అందించారని, ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి హర్షదాయకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటి కుమారస్వామిరెడ్డి, విఆర్ఒలు, డీలర్లు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

కంబదూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త



సచివాలయంలో అధికారులు లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మండలంలోని కూరాకులవల్లి గ్రామంలో సచివా లయం అధికారు లు సమయపాలన పాటించకపోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకా రం సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉంది. అయితే శనివారం మధ్యాహ్నం 12 గంటలైనా అధికారులెవరు విధులకు హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. పలు పనులు నిమిత్తం సచివాలయానికి వెళ్లిన ప్రజలు అధికారులు లేక గంటల తరబడి సచివాల యం వద్ద వేచి చూస్తున్నామని మండిపడుతున్నారు. ఇదే విషయమై ఎంపీడీవో సూర్యనారాయణ ను ఫోన్లో సంప్రదించగా సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి ,వివరణ కోరతానని చెప్పారు.

## శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు

మడకశిర ఆగస్టు 23 ప్రభాతవార్త;



ప్రత్యేక అలంకరణలో శ్రీఆంజనేయస్వామి

మండల పరిధిలోని బుళ్లసముద్రం తడకలపల్లికి మధ్యలో గౌడేటి మలుపు వద్ద నున్న శ్రీఆంజనేయ స్వామికి శనివారం ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. శ్రావణమాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను జరిపించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు మహామంగళహారతి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం-కె.విశ్వనాథ్



మట్టి వినాయకులతో అధ్యాపక బృందం

మడకశిర ఆగస్టు 23 ప్రభాతవార్త;

ఈనెల 27వ తేదీన వచ్చే వినాయకచవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతు లని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని బుళ్ళసముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలోని బుళ్ళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో భాగంగా పాఠశాలలో రాబోవు వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క ఇంటిలో మట్టి వినాయకులనే పూజించాలని మట్టి వినాయకుల గురించి పర్యావరణం గురించి విద్యార్థులకు తెలియజేసి వారి చేత మట్టి వినాయకులను తయారు చేయించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల చైర్మన్ కిష్టప్ప, కమిటీ సభ్యులు, గ్రామస్తులు ముఖ్యఅతిథిగా గుండుమల మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్పలు పాల్గొన్నారు.

03ATP23_03ATP23.qxd 23-08-2025 PM 11:10 Page 1



## ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



పరిసరాలు పరిశుభ్రత గురించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని "వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల" పై తమ తోటి వారికి అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జెసి పాల్గొని అధికారుల తో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆగ స్టు మాసానికి సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర థీమ్ వర్షాకాల నేపథ్యంలో మా న్సూన్ హైజీన్ అని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించి తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తోటి వారికి కూడా "వర్షాకా లంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల" పై అవగాహన కల్పించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోల, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్, ఖజానా శాఖ అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం : జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



టంగుటూరి ప్రకాశంకు నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్, ఆగస్ట్ 23: ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వారి జీవి తం స్ఫూర్తిదాయకం ఆదర్శనీ యం అని అనంతపురం సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయ ంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి జెసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని, సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరు గడించారనీ కొనియా డారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు విశేష కృషిచేశారనీ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మా లోల, అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా

## ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



ఉచిత ఇసుక విధానం సజావుగా చేపట్టాలని సూచిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 23 ప్రభాతవార్త

జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరే ట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైన్స్ శాఖ పరిధిలో ఉచిత ఇసుక విధానం అమలుపై ఏజెన్సీలు, రవాణాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇసుక సక్రమంగా మనకు అందుతుందా లేదా, ఇసుక ధర లు మనకు ఎక్కువ ఉన్నాయా.. తక్కువ ఉన్నాయా, ఉచిత ఇసుక విధానం మీకు అనుకూలంగా ఉందా లేదా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోం దన్నారు. సక్రమంగా ఇసుక ఆపరేషన్స్ చేయాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇసుకను సక్రమంగా అందుబాటులో పెట్టాలన్నారు. ఇసుక లొకేషన్స్‌లో ఉన్న వీఆర్వోలు, పంచాయతీ సెక్రట రీలు, మైన్స్ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అందులో అన్ని వివరాలు తెలియజేయాలన్నారు. ఎలాంటి నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మైన్స్ డిడి ఆదినారాయణ, కనేకల్ తహసీల్దార్ బ్రహ్మయ్య, తాడిపత్రి మైన్స్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మండల అధికారులు

గార్లదిన్నె ఆగస్టు 23 ప్రభాతవార్త :

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గార్లదిన్నెలో శనివారం పంచాయ తీ కార్యాలయం పరిధిలో ఎంపిడిఓ యోగనంద రెడ్డి ఆధ్వర్యంలో డ్రైనేజీ క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, డ్రైనేజీలకు మందు స్ప్రే చేపట్టారు.. అనంతరం ర్యాలీగా వెళ్ళి మానవ హారం నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.. ఈ సందర్భంగా యోగనంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతగా భావించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీకాళికాదేవి ఆలయంలో హోమాలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

శ్రావణమాసం అమావాస్యను పురస్కరించుకుని శనివారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారి దేవస్థానంలో శ్రీమహాగణపతి హోమం, శ్రీలక్ష్మీ గణపతి, శ్రీసరస్వతి దేవి, శ్రీదుర్గాదేవి హోమాలను ఆలయ అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చనలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం హోమాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మాతృ మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు



మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ.బి.దేవి

అనంతపురం వైద్యం ఆగస్టు 23 ప్రభాతవార్త

మాత శిశు మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి వైద్యాధికారులను సిబ్బందిని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జూలై మాసంలో జరిగిన ఆరు శిశు మరణాలు రెండు మాతృ మరణాల పై సదరు వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మాతృ మరణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రమాదకార లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఇప్పటి అప్పుడు వారితో పాటు వారి తల్లిదండ్రులు కు సైతం అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,వారు సుఖప్ర సవం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణి ల , పిల్లల ఆరోగ్యం ప్రమాదాల లో పడుతుందని వైద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదని అలాంటి వారిని చైతన్య పరచడం మన భాద్యత అన్నారు. శిశు , మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణంతో మరో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలలు పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు, మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖలో ఉన్న సూపర్వైజరీ సిబ్బంది కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు, ఐ సి డి యస్. ప్రాజెక్టు సిబ్బంది గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు .ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు.అలాగే రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్. వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు తల్లి మరియు బిడ్డకు సంబందిం చిన ఆరోగ్యం పై అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ఈ సందర్భ ంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ డేవిడ్ సెల్వం రాజు మాట్లాడుతూ శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాల న్న ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు, మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మర ణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు .ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, మత్తు మందు నిపుణులు,డాక్టర్ నవీన్ కుమార్,చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ ప్రణీత్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పద్మశ్రీ, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీలా దేవి ,హేమలత ఐ సి డి యస్ సి డి పి ఓ లు అనురాధ,ఉమాశంకరమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



కామ్రేడ్ సురవరం కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 23 ప్రభాతవార్త

వామపక్షాల ఐక్య ఉద్యమాల కోసం తన జీవిత చరమాంకం వరకు కృషిచేసిన కమ్యూనిస్టు పార్టీ యోధులు సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ సీనియర్ నాయకులు ఐదుకల్లు రవీంద్రనాథ్ కొనియాడారు. సిపిఐ అగ్ర నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని ఆయన అన్నారు. శుక్రవారం అనంతపురంలో సిపిఐ కార్యాల యంలో మధ్య తరగతి విభాగం కన్వీనర్ కె. చెన్నకేశవ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ముందుగా సురవరం చిత్ర పడటానికి నివాళలర్పించి, రెండు నిమిషాలు మౌనము పాటించిన అనంతరము రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1970 లో తనకు సుధాకర్ రెడ్డి పరిచయమని విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు సల్పిన ఉద్యమకారుడని గుర్తు చేశారు. జాతీయ నాయకుడిగా క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా రాజకీయ శిక్షణ తరగతులలో సురవరం ప్రసంగానికి ఎందరో కార్యకర్తలు ఆకర్షితులయ్యారని గుర్తు చేశారు. 1975లో తాను రష్యాకు వెళ్లే సందర్భంలో ఢిల్లీలో ఉన్న సురవరం సుధాకర్ రెడ్డి తో రెండు నెలలు కలిసి ఉండే సమయం దొరికిందన్నారు. అతనితో గల అనుబంధాలను ఆయన పంచుకున్నారు. సిపిఐ ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన ఎంపీగా పనిచేసిన సమయంలో పేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. సిపిఐ, సిపిఎం రెండు పార్టీలు ఒకటవ్వాలని ఐక్య పోరాటాలు ఐక్య ఉద్యమాలతో ఇది సాధ్యమని జీవిత చరమాంకం వరకు ఆయన సల హాలు సూచనలు ఇచ్చే వారన్నా రు. పార్లమెంటులో కమ్యూనిస్టులు ప్రాధాన్యత పెరగాలని కోరుకునే వ్యక్తుల్లో ఆయన మొ దటి వాడని అన్నారు. తెలం గాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సురవ రం పాత్ర మరువలేమ న్నారు. తాను నమ్మిన సిద్ధాంతా న్ని కార్యకర్త స్థాయి వరకు తీసు కెళ్లిన మహనీయుడని కొనియా డారు. ఎస్టీయు లీడర్ అజయ్ మాట్లాడుతూ 15 ఏళ్ల వయసులోనే విద్యా ర్థి పోరాటాలకు ఆకర్షితులైన సురవరం సుధాకర్ రెడ్డి భూస్వాములకు వ్యతి రేకంగా అనేక ఉద్యమాలు నడిపారని పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత సాధిం చాడన్నారు. కార్యకర్తగా ఎదిగి జాతీయ నాయకత్వా న్ని తీసుకొని కమ్యూని స్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐ నాయకులు మరియు అడ్వకేట్ మాలపాటీ వేణుగోపాల, రూరల్ మండల సిపిఐ నాయకులు చియ్యేడు క్రిష్ణాలు మాట్లాడారు. ఈ కార్యక్ర ంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కల్లప్ప,మధ్య తరగతి విభాగం కోకన్వీనర్ తెంపెను నాగేష్, రైతు సంఘం నాయకులు చిత్ర నరేంద్ర,పాతవూరు హమాలీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు శింగనమలలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ

### - హాజరు కానున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 23 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో నేడు (ఆదివారం) జరగనున్న స్త్రీ శక్తి విజయోత్స వ సభకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ పేర్కొన్నారు. ఏర్పాట్లపై శనివారం సాయంత్రం టిడిపి నాయకులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వాహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ మాట్లాడుతూ.. ఉదయం 9 గంటలకు స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినా రాయణ, ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, మట్లగొంది అనిల్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, శంకర్‌నారాయణ, పరుశురామ్, వీరాంజినే యులు, ఐ టిడిపి ముని, బెస్త శంకర్, హమాలీ నాగరాజు, మాసుల్ ప్రకాష్, కురాకురాముడు, డీలర్ సత్యనారాయణ, నరేష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు - - నన్ను మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్‌గా ఎన్నిక చేయటమే అందకు నిదర్శనం - కొట్టం మాలిక్ వెల్లడి




సమావేశంలో మాట్లాడుతున్న కొట్టం మాలిక్

పామిడి, ఆగస్టు 23 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారాద్యంలోని ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అని గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్ పేర్కొన్నారు. నామినేటెడ్ పోస్టుల నియామకంలో అన్నివర్గాలు ప్రత్యేకించి ముస్లింలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం ముస్లిం సోదరులు టిడిపి కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కొట్టం మాలిక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీలో కష్టపడ్డ ప్రతిఒక్కరి సేవలను గుర్తిస్తున్న టిడిపి అధినాయకత్వం వారికి తగిన గుర్తింపు ఇస్తూ నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాన్ని కల్పిస్తుందని నన్ను గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్‌గా నియమించటం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి నాయకత్వం సమన్వయంతో ముందుకెళ్తూ కూటమి పార్టీల శ్రేణులకు నామినేటెడ్ పోస్టులను కేటాయిస్తుండటం అందుకు నిదర్శనమన్నారు. పార్టీ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుత్తి మార్కెట్‌యార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తూ రైతుల అభ్యున్నతికి పాటుపడుతామని ఇదేక్రమంలో రాబోవు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతూ భారత ప్రధానిగా నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను మరోసారి గెలిపించేందుకు సైనికుల్లా కృషి చేస్తామని కొట్టం మాలిక్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, టిడిపి రూరల్, పట్టణ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చీమల రాము, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్‌బాషా, నాయకులు కరూరు శివశంకర్, గాధిలింగగౌడ్, హుసేన్‌పర, బాబా ఫక్రుద్దీన్, బిజేపి, జనసేనపార్టీ శ్రేణులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీ పనికి వెళ్లి మహిళ మృతి



మృతి చెందిన లక్ష్మిదేవి

శింగనమల, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మిదేవి(50) అనే మహిళ మండల పరిధిలోని సకలం చెరువు గ్రామానికి వ్యవసాయ కూలీ పనికి పోయి పని చేస్తుండగా స్పృహ కోల్పోయిందని తోటి కూలీలు, గ్రామస్తులు తెలిపారు. వారి వివరాల మేరకు.. వెంటనే ఆమెను తోటి కూలీలు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిశీలించిన వైద్యులు లక్ష్మిదేవి చనిపోయినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఆమెకు భర్త, కూతురు, కుమారుడు ఉన్నట్లు వారు తెలిపారు. ఇటీవలే ఆమె కుమారుడికి శింగనమల మరువ కొమ్మవద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఇప్పటికీ ఇంకా అతను కోలుకోకనే తల్లి మరణించడంతో ఆ కుటుంబాన్ని అందరూ పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో ఆమె కూలీపైన కుటుంబం ఎక్కువగా ఆధారపడి జీవనం సాగించేది, తల్లి చనిపోవడంతో కుటుంబ పోషణ మరింత భారంగా తయారైంది. మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే దయతలచి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మత్తుతో జీవితం చిత్తు ఈగల్ సెల్ నోడల్ ఆఫీసర్ గోపినాథ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ గోపినాథ్ రెడ్డీ

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 23, ప్రభాతవార్త : విద్యార్థులు తెలిసి తెలియని వయసులో సరదా కోసం మత్తుకు అలవాటు పడితే వారి జీవితం చిత్తయి పోతుందని ఈగల్ సెల్ నోడల్ ఆఫీసర్ గోపినాథ్ రెడ్డి సూచించారు. నాసా ముక్త భారత్ అభియాన్ ఆవిర్భావ మాసోత్స వాలలో బాగంగా మత్తు పదార్థాల నివారణపై మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్ మరియు కళాశాల మరియు జీవన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఈగల్ నోడల్ ఆఫీసర్ గోపినాథ్ రెడ్డి గారు , ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరి డ్రగ్స్ నివారణపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా ఈగల్ క్లబ్ మరియు ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ముందుకు వెళ్లాలని, అదే విధంగా మహిళలు మరియు పిల్లల రక్షణకు సంబందించిన చట్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి వారి చేత నాసా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమం లో నల్లమడ శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ, మహిళా కానిస్టేబుల్ చందన , మరియు సంబందిత స్కూల్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ లు , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్వాలిటీ కంట్రోల్‌లో కోర్‌కటింగ్‌దే కీలక పాత్ర

### - ఈఈ మల్లికార్జున మూర్తి




కోర్ కటింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఈఈ మల్లికార్జున

అనంతపురం సిటీ, ఆగస్టు 23 ప్రభాతవార్త

అభివృద్ధి పనులలో క్వాలిటీ కంట్రోల్‌లో కోర్ కటింగ్ ఎంతో కీలకమని పంచాయితీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ ఈఈ మల్లికార్జున మూర్తి పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ సెంటర్-1లో శనివారం నూతన కోర్ కటింగ్ మిషన్‌ను ఆయన పూజలు నిర్వహించి ప్రారంబిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆధునిక యంత్రం ద్వారా క్వాలిటీ కంట్రోల్‌లో సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఈ లోకన్న, జూనియర్ అసిస్టెంట్, షేక్ రఫితోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామికి పంచామృతాభిషేకాలు



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకుని ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు శ్రీర ంగనాథస్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి



: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయరాదన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ వుండకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులకు దూరంగా వుండాలని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ ఓబిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సలీం, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీఆంజనే యస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం అమావాస్యను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా హోమాది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## అస్తమించిన ఎర్రజెండా ముద్దుబిడ్డ

### -సిపిఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల ఘన నివాళి



సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఎర్ర జెండా ముద్దుబిడ్డ, సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి అస్తమించారు. ఆయన మృతి పట్ల యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో శనివారం యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ, విద్యార్థి, యువజన, నిరుపేద, బడుగు బలహీన వర్గాల, కర్షక ఉద్యమ నిర్మాత, అలుపెరుగని పోరాట నాయకులు ఆయన 1998, 2004లో పార్లమెంటు సభ్యులుగా అనేక పార్లమెంటు కమిటీల్లో సభ్యునిగా వున్నారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయిరెడ్డి, సిపిఐ నాయకులు రసూల్, రామయ్య, రంగస్వామి, వెంకటస్వామి పుట్లూరు నరసింహులు, సుబ్బారావు, మాబు, రఫి, షెక్షావలి, రమేష్, చైతన్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

## టెక్‌లో ఘనంగా ఓరియింటేషన్ కార్యక్రమం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థులకు శనివారం ఓరియింటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటెక్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, చదువుతో పాటు క్రమశిక్షణ వుంటే ఎటువంటి లక్ష్యాన్ని అయినా ఛేదించవచ్చన్నారు. అనంతరం డైరెక్టర్ నటరాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు లోనుకాకూడదన్నారు. వారి ఆశయం కోసం అధ్యాపకులు ఎంతో దోహదపడతారన్నారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా విద్యను అభ్యసించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, బోర్డ్‌మెంబర్స్ కె.నిహారిక, కె.షాలిని, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసి భానుప్రసాద్, హెచ్ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

